తీరంలో బోట్లు పరిశీలన

విశాలాంధ్ర-నక్కపల్లి: రాష్ట్రంలో మత్స్యకారులకు ప్రభుత్వం చేపడుతున్న మత్స్యకారుల భరోసాలో కార్యక్రమంలో భాగంగా మండలంలో రాజయ్యపేట గ్రామంలో తీరంలో ఉన్న సిసి బోట్లు ఎంసీ బోట్లు లైసెన్సులను సచివాలయ ఫీల్డ్ అసిస్టెంట్ త్రినాథ్, నాగమణి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మత్స్యకార నాయకులు మాట్లాడుతూ ఈ నెల 26న వేట నిషేధిక సమయంలో మత్స్యకారుల వారి అకౌంట్లో 20 వేల రూపాయలు వేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పిక్కి సత్తియ్య సొసైటీ ప్రెసిడెంట్ విక్కి కోదండరావు టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు పీక్కి గంగరాజు వాసుపల్లి శివ వాసుపల్లి రాము మైలపల్లి ప్రసాద్ సత్యారావు చోడిపల్లి రాంబాబు జనసేన నాయకులు బొంది గుర్రన్న పీక్కి చిన్నారి పెట్టి కిరణ్ గోసల అంజి పీక్కి కోటి అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు

ప్రమాదాల నివారణకు కృషి చేయాలి

పరిశ్రమల ప్రతినిధులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ తుహిన్ సిన్హా

విశాలాంధ్ర-పరవాడ: అనకాపల్లి జిల్లాలో పారిశ్రామిక ప్రాంతాల్కైన పరవాడ, అచ్యుతాపురం, రాంబిల్లిలో గల ఫార్మా కంపెనీల్లో జరిగే ప్రమాదాల నివారణకు ఆయా పరిశ్రమల యాజమాన్య ప్రతినిధులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ పిలుపునిచ్చారు. పరవాడలోని ఓ ప్రైవేట్ హెూటల్ నందు శుక్రవారం ఆయా పరిశ్రమలకు చెందిన మేనేజింగ్ డైరెక్టర్లు, డైరెక్టర్లు, హెచ్ఆర్ మేనేజర్లతో భద్రతా చర్యలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. కలెక్టర్ విజయకృష్ణన్, ఎస్పీ తుహిన్ సిన్హా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పరిశ్రమల ప్రతినిధులు, భద్రతాధికారులు, సంబంధిత శాఖల అధికారులుకు పలు సూచనలు, సహాహాలు చేసారు. ఈ సంధర్భంగా కలెక్టర్ విజయ కృష్ణన్ మాట్లాడుతూ "గత ఘటనల నుండి పాఠాలు నేర్చుకొని భవిష్యత్‌లో ప్రమాదాలు జరుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్మికుల్లో అవగాహన పెంచేందుకు తగిన శిక్షణ ఇవ్వాని, అత్యవసర పరిస్థితుల్లో సమర్థవంతంగా స్పందించే వ్యవస్థలను సమకూర్చుకోవాలని సూచించారు. ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ "పరిశ్రమలు అభివృద్ధి, యువతకు ఉపాధి కల్పిస్తున్నాయని, అదే పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలను పాటించడం ప్రతి పరిశ్రమ యొక్క బాధ్యత అని పేర్కొన్నారు. ప్రమాదాల సమయంలో స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ ప్రకారం స్పందించి ప్రాణ, ఆస్తి నష్టాన్ని తగ్గించవచ్చని తెలిపారు. ప్రమాదాల నియంత్రణకు సంబంధిత శాఖల మధ్య సమన్వయం ఎంతో అవసరం అని పేర్కొన్నారు. పరవాడ డిఎస్పీ విష్ణు స్వరూప్ మాట్లాడుతూ, ఇటీవల జరిగిన కొన్ని పారిశ్రామిక ప్రమాదాలను విశ్లేషించి వాటి కారణాలను వివరించి భవిష్యత్తులో జరగకుండా ఉండడానికి తగు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జాయింట్ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ జె.శివశంకర్ రెడ్డి, బాయిలర్ ఇన్స్పెక్టర్ కె.వీరభద్రరావు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈఈ పివి ముకుందరావు, జిల్లా ఫైర్ ఆఫీసర్ ఆర్.వి.రమణ, డ్రగ్ ఇన్స్పెక్టర్ శ్రీ వి.అభిప్రియ, లేబర్ డిపార్ట్‌మెంట్ ఇంచార్జ్ అధికారి కె.వసంతరావు, పరవాడ ఇన్స్పెక్టర్ ఆర్. మల్లికార్జున రావు, అచ్యుతాపురం ఇన్స్పెక్టర్ ఎన్.గణేష్, రాంబిల్లి ఇన్స్పెక్టర్ సి.హెచ్. నరసింహారావు, ఎస్సైలు కృష్ణారావు, రామారావు, మహాలక్ష్మి,పారిశ్రామిక భద్రతా అధికారులు, స్థానిక పోలీసులు, పరిశ్రమల సేఫ్టీ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలు క్రమశిక్షణతో మెలగాలి

పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవంలో ఎంపీ భరత్

విశాలాంధ్ర-పరవాడ: మనోభావాలు దెబ్బ తినకుండా కార్యకర్తలంతా క్రమశిక్షణతో మెలగాలని విశాఖ పార్లమెంటు సభ్యుడు ఎం.భరత్ పిలుపునిచ్చారు. పరవాడ మండలం గొర్లివానిపాలెంలో తెలుగుదేశం నూతన పార్టీ కార్యాలయాన్ని ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. పెందుర్తి నియోజకవర్గం ఇంచార్జ్, రాష్ట్ర ఆయిల్ సీడ్స్ గ్రావెర్స్ ఫెడరేషన్ చైర్మన్ గండి బాబ్జి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, పార్టీ శ్రేణులకు భరత్ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమిలో ఉన్నందున చిన్న చిన్న పొరపాట్లు జరుగుతాయని, త్వరలో అవన్నీ సర్దుకుంటాయని పేర్కొన్నారు. వాటిని పక్కనపెట్టి అందరినీ కలుపుకొని ముందుకెళ్లాలని సూచించారు. స్థానిక ఎమ్మెల్యేతో కూడా వెళ్లి మన కార్యకర్తలకు పనులు చేసుకునే విధంగా నడుచుకోవాలన్నారు. తెలుగుదేశం అంటేనే క్రమశిక్షణ గల పార్టీ అని దానికను గుణంగానే అందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గండి బాబ్జి మాట్లాడుతూ తానెప్పుడూ కార్యకర్తలకు అందగానే ఉంటానని భరోసా ఇచ్చారు. కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా తాను ముందే ఉంటానని పేర్కొన్నారు. ప్రతి మండలంలో గ్రామ, మండల కమిటీలలో సమర్థవంతంగా పనిచేసే నాయకులకి ఇవ్వడం జరుగుతుందన్నారు. గ్రామ గ్రామాన సమస్యలు తెలుసుకునేందుకు ప్రతి బుధవారం గ్రామ సభలు ఏర్పాటు చేస్తున్నామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఎలాంటి అపోహలకు పోకుండా పెందుర్తిలో నాయకులు, కార్యకర్తలు ఒకే మాట మీద ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బత్తుల తాతయ్య బాబు, నోదగల కృష్ణ, పైల జగన్నాధ రావు, మాసవరపు అప్పలనాయుడు, వియ్యపు చిన్నా, రెడ్డి నారాయణరావు, కాళ్ల వరలక్ష్మి, కన్నూరు దేవి వెంకటరమణ, గొర్లి కనకారావు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీల బకాయిలు వెంటనే చెల్లించాలి

ఉపాధి కూలీల నిరసన

విశాలాంధ్ర-కె కోటపాడు: ఉపాధి కూలీల బకాయిల వెంటనే చెల్లించాలని జీవిత కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి ఎర్రదేవుడు డిమాండ్ చేశారు. శుక్రవారం గోండుపాలెంలో ఉపాధి హామీ బకాయిలు చేల్లించాలని ఆందోళన చేపట్టారు అనంతరం యర్రాదేముడు మాట్లాడుతూ,జిల్లా వ్యాప్తంగా దాదాపుగా 55 కోట్లు బకాయిలు కూలీలకు చెల్లించాలని అన్నారు. ఈ సంవత్సరం కోత్త పనులుకు గాను 7 రూపాయలు పెంచి ఉపాధి కూలీలు పండగ చేసుకోమంటు ప్రభుత్వ ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు,మండు టెండలో పని చేస్తున్న కూలీలకు కనీనం టెంట్ సౌకర్యం కూడా కల్పించలేని నిస్సహాయి స్థితిలో ప్రభుత్వ ఉందన్నారు. గతంలో తట్టా గునపాం పార మంచి నీళ్ళు ట్రావిలింగ్ సమ్మర్ ఎలవెన్సులు ఇచ్చే వారని అవి పూర్తిగా కట్ చేసి 7 రూపాయలు పెంచి నట్లు ప్రకటించడం అన్యాయమన్నారు. ఉపాధి హమి శాఖకు పవన్ కల్యాణ్ వంటి వ్యక్తులు మంత్రులు గా ఉండి కూలీలు కష్టాన్ని అర్థం చేసుకోక పోవడం విచార కరమ న్నారు,ఉపాధి హామీ కి లక్ష కోట్లు ఉన్న బడ్జెట్ ను నరేంద్ర మోడీ ప్రభుత్వం దశలవారీగా 62 వేలు కోట్లు కు తగ్గించుకుంటూ వచ్చిందన్నారు. నిత్యవసర ధరలు వీపరీతంగా పెరిగి పోవడం కూలీలకు ఇచ్చే 307 రూపాయలు ఎమూలకు సరిపోదన్నారు. 13 వారాలు నుండి బకాయిలు చేల్లించక పోవడం కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. మేటిరియల్ చార్జీలు వీపరీతంగా పెంచెసి కూలీలు పొట్ట గోడుతున్నారని అగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఉపాధి కూలీలు కష్టం పైనే రాష్ట్రం అబివృద్ధి ఉందన్నారు. తక్షణమే ప్రభుత్వం బకాయిలు విడుదల చేయాలని అన్నారు.

పోలేపల్లి లో ఉపాధి కూలీల నిరసన

విశాలాంధ్ర -బుచ్చయ్య పేట: మండలంలోని పోలేపల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీలు నిరసన చేపట్టారు గత 13 వారాలుగా ఉపాధి హామీ కూలి పనులకు డబ్బులు రావడంలేదని గ్రామస్తులంతా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా రైతు సంఘం సహాయ కార్యదర్శి ఎస్వి నాయుడు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా సుమారు 55 కోట్ల రూపాయల ఉపాధి కూలీ బకాయిలు చెల్లించడం లేదని ఇలాగైతే ప్రజలు ఎలా బతుకుతారని ఉపాధి హామీ నిధులను పక్కదారి పట్టించి ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం తగదని ఇకనైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకొని ప్రజలకు డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు.

ఎస్సీ వర్గీకరణకు ఆర్డినెన్స్ జారీ చేయడం పట్ల ఎమ్మార్పీఎస్ నేతలు హర్షం

విశాలాంధ్ర-సబ్బవరం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్య, వైద్య, ఉద్యోగ నియామకాల్లో ఎస్సీ వర్గీకరణ అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేసి గవర్నర్ ఆమోదం పొంది ఈ బిల్లును న్యాయశాఖకు పంపడం పట్ల మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అనకాపల్లి జిల్లా మాజీ అధ్యక్షులు గౌటివాడ సామ్రాట్ కుమార్, ఎమ్మార్పీఎస్ నేతలు హర్షం వ్యక్తం చేశారు. సామ్రాట్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఏబీసీడీ వర్గీకరణ విజయోత్సవ సంబరాలుకు సంబందించి జిల్లా ముఖ్య నాయకులుతో ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు. ఈ సందర్భంగా సామ్రాట్ కుమార్ మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి 30 ఏళ్ళ సుదీర్ఘ పోరాటానికి అండగా నిలిచి ఎస్సీ వర్గీకరణకు చిత్తశుద్ధితో కట్టుబడి ఉన్న ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడేనని తెలిపారు. అనకాపల్లి జిల్లా అధ్యక్షులు యలక మల్లిబాబు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ కి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కి,ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఆర్డినెన్స్ తీసుకురావడం పట్ల,గెజిట్ ముద్రణకు ఆదేశాలు ఇవ్వడం పట్ల కూటమి ప్రభుత్వానికి ఎలుసూరి ఘాటీలు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కన్వీనర్ ఇందుగుబిల్లి గోపీ , జిల్లా లోని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, ఎంఈఎఫ్, నాయకులు కొల్లి చిన్న అప్పారావు, కట్టమూరు మంగరాజు,కండెల వెంకటరావు మాస్టారు, కాకినాడ కనకేశ్వరరావు, గంపల చినరాజు, మంజేటి రాజబాబు, మారేడు పూడి సతీష్, చెవ్వేటి అప్పారావు చెవ్వేటి రమేష్, అప్పారావు రాగూర్, తదితరులు పాల్గొన్నారు.

బరితెగిస్తున్న అక్రమ గ్రావెల్, ఇసుక మాఫియా ముఠాలు

- మొద్దు నిద్ర నటిస్తున్న ప్రభుత్వ అధికారులు
- కూటమి నాయకుల అండదండ లతో రాత్రి, పగలు విచ్చలవిడి తనం
- కుప్ప కూలడానికి సిద్ధంలో ప్రభుత్వ కట్టడాలు



విశాలాంధ్ర-చోడవరం: మండలంలో ఇసుక, గ్రావెల్, మట్టి మాఫియాలు టిడిపి, జనసేన కూటమి నేతలు, ప్రభుత్వ అధికారులు అండదండలతో బరి తెగిస్తున్నారని మహిళ, ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి. అడ్డుకునే అధికారులను లంచం, రాజకీయంతో వశం చేసుకుంటున్న మాఫియా రాత్రి, పగలు తేడా లేకుండా శారదా, బొడ్డేరు, పెద్దేరు నదుల్లో అక్రమ ఇసుక, తవ్వకాలు రవాణా కొనసాగిస్తున్నారు. మండలంలోని ఖండేపల్లి, భోగాపురం, శేమునాపల్లి, అంబేద్కర్‌పురం, ముద్దుర్తి, జుత్తాడ, గజపతినగరం, లక్కవరం, గౌరీపట్నం తదితర నదీ పరివాహక గ్రామాల్లో అక్రమంగా గ్రావెల్ మట్టి ఇసుక తవ్వకాలు రవాణా అడ్డు అదుపు లేకుండా చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రావెల్ మట్టి ఇసుక తవ్వకాలు కారణంగా గ్రామాల్లో రోడ్లు, విలువైన ప్రభుత్వ కట్టడాలు ఛిద్రమవుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. కూటమి రాజకీయ నాయకుల అండ దండలతో రెవెన్యూ, మైనింగ్, పోలీస్ తదితర ప్రభుత్వ శాఖలను మాఫియా సొమ్ము ఇచ్చి కొనేశారు. దీంతో ఇసుక మాఫియా పై ఫిర్యాదు చేసినను ప్రభుత్వ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ప్రజా, మహిళా సంఘాలు ఆరోపిస్తున్నాయి. పక్క మండలాల్లో చౌడువాడ, విజయరామరాజుపేట తదితర గ్రామాల్లో ఇసుక డంపింగ్ యార్డులు తయారుచేసి, అక్రమ ఇసుక ను జిల్లాలోని పలు పట్టణాలకు లారీలు, ట్రాక్టర్లతో అక్రమంగా రవాణా చేస్తున్నారు. అధికార, ప్రతిపక్ష రాజకీయ నాయకులు కుమ్మక్కై ఇసుక వ్యాపారాలు చేస్తున్నారని ప్రజా సంఘాలు ఆరోపణ చేస్తున్నాయి. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ ఇసుక, గ్రావెల్, మట్టి మాఫియాను అరికట్టి గ్రామీణ రహదారులు, ప్రజా ఉపయోగకరమైన విలువైన ప్రభుత్వ కట్టడాలు, వంతెనలు కాపాడవలసిందిగా మహిళ, ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

ఆరు కిలో మీటర్ల డోలీ మోతలు...

శిఖర పశువులబంద పీవీటీజీ ఆదివాసీ గ్రామంలో రహదారి, వైద్య సదుపాయం కల్పించాలని గ్రామస్తుల మొర...

విశాలాంధ్ర -వి.మాడుగుల: మాడుగుల మండలం అవురువాడ పంచాయతీ సామాలమ్మకొండ శిఖర పశువులబంద పీవీటీజీ ఆదివాసీ గ్రామంలో సేదరి కొండలరావు(7) గత రెండు వారాలుగా జ్వరంతో బాధపడుతున్నాడు. అయితే శుక్రవారం జ్వరం తీవ్రత అధికం కావడంతో పశువులబంద గ్రామం నుంచి కుటుంబ సభ్యులు డోలి మోతల సాయంతో 6 కిలోమీటర్లు మేర రావికమతం మండలం తానినిమానుచెట్టు వరకు తరలించారు. అక్కడ నుంచి ద్విచక్ర వాహనంలో కొత్తకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువెళ్లారు. తమ గ్రామంలో ఎవరికి ఎటువంటి అనారోగ్యం చేసినా డోలి మోతలు తప్పడం లేదని వాపోయారు. గ్రామంలో రోడ్డు సౌకర్యంతో పాటు కరెంట్ సౌకర్యం కూడా లేదని చెబుతున్నారు. ఇప్పటికైనా గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని ఆయా గ్రామస్తులు కోరుతున్నారు.

చొరబడుతున్న ఉగ్రవాదం ...

- ముందుగా మేల్కోపోతే పెను ప్రమాదం తప్పదు అంటున్న మేధావులు, సీనియర్లు

విశాలాంధ్ర-చోడవరం : సాధారణ ప్రజల మాటున గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు ఉగ్రవాదం చొరబడుతొందని మేధావులు, సీనియర్లు, ప్రజా సంఘాలు హెచ్చరిస్తున్నాయి. చాప కింద నీరులా ఉగ్రమూకులు అన్ని రవాణా మార్గాలలో రూరల్, అర్బన్ ప్రాంతాలలో తిష్ట వేస్తున్నారు. నిఘా వర్గాలు ముందుగా మేలుకోపోతే పెను ప్రమాదం తప్పదు అంటున్నారు. ప్రజలను సోదాలు చేస్తున్నారే తప్ప వారి గుర్తింపును పట్టించు కోవడంలేదని ఆరోపిస్తున్నారు. ప్రజా గుర్తింపు సోదాలకు లౌకికవాదం అడ్డు తగులుతోందని విమర్శలున్నాయి. ఇప్పటికే బెంగాల్ కు ఉగ్రదాదులు చేరాయి. వక్ఫ్ బిల్లు ఆమోదం తో అల్లరి మూకలు చెలరేగవచ్చునని ప్రభుత్వాల హెచ్చరికలు పెడచెవిన పెడితే భారీ మూల్యం చెల్లించక తప్పదని మహిళ ప్రజా సంఘాలు హెచ్చరిస్తున్నాయి. రక్షణ, నిఘా వర్గాలు మరింత పటిష్టంగా సోదాలు నిర్వహించి భారతీయేతరులను నిరోధించ వలసందిగా ప్రజా మహిళా సంఘాలు విజ్ఞప్తి చేస్తున్నాయి. చాప కింద నీరులా బస్సుల్లోను, చుట్టరికపు వంకలతోను చుట్టు ముడుతున్నారు. ఉగ్ర మూకలకు స్తావరం కల్పిస్తున్న కొందరు స్థానికులపై తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

పెదపూడి లో రెండు తాగు నీటి బోరులకు శంకుస్థాపన

విశాలాంధ్ర-బుచ్చయ్య పేట : మండలం లో పెదపూడి గ్రామ పంచాయతీ పరిధిలో రెండో వార్డు, మూడో వార్డు లలో ఎంపీపీ దాకవరపు నాగేశ్వరిదేవి నిధులు తో శాసన సభ్యులు కె ఎస్ ఎన్ ఎస్ రాజు ఆశీస్సులు తో విశాఖ డైరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గోకివాడ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో రెండు త్రాగు నీటి బోరులకు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమం లో సాగు నీటిసంఘం అధ్యక్షులు ఉండా తాతారావు, స్కూల్ చైర్మన్ రమణ, జనసేన గ్రామ అధ్యక్షులు మహేష్ తో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

బాణాసంచా కేంద్రాన్ని తనిఖీ చేసిన డీఎస్పీ

విశాలాంధ్ర-నాతవరం: నర్సీపట్నం సబ్ డివిషనల్ పోలీస్ ఆఫీసర్ పి.శ్రీనివాసరావు శుక్రవారం నాతవరం మండల కేంద్రంలో తాండవ రోడ్ లో ఉన్న అయ్యప్ప ఫైర్ క్రాకర్స్ అండ్ బాణాసంచా కేంద్రంలో తనిఖీలు చేయడం జరిగింది. ముఖ్యంగా ప్రమాదం జరిగినప్పుడు, తగిన భద్రత ప్రమాణాలు ఉన్నాయా లేవా అని పరిశీలించారు. అనంతరం లైసెన్స్ పత్రాలను పరిశీలించి, పలు సూచనలను చేయడం జరిగింది. ఆయన వెంట నర్సీపట్నం రూరల్ ఇన్స్పెక్టర్ రేవతమ్మ, నాతవరం ఎస్ఐ సిహెచ్. భీమరాజు ఉన్నారు.

మే 7న శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి జయంతి

విశాలాంధ్ర-చోడవరం: మే 7 న చోడవరం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు జయంతి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయిని ఆలయ కమిటీ శుక్రవారం ఓ ప్రకటనలో తెలియజేశారు. ఈ పూజ కార్యక్రమంలో పాల్గొనే భక్తులు తమ పేరు, గోత్ర నామాలు ముందుగా నమోదు చేసుకోవాలన్నారు. మే 3వ తేదీ లోగా పేర్లు ముందుగా నమోదు చేసుకోవాలని, పేర్లు నమోదు చేసుకున్న భక్తులకు అమ్మవారి కి పూజ చేయించిన చీరలు, పసుపు, కుంకుమ, గాజులు అందజేయబడతాయని తెలిపారు. అమ్మవారి అనుగ్రహానికి పాత్రులయ్యేందుకు భక్తులందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములవ్వాలని వారు కోరారు. మరింత సమాచారం కోసం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ కమిటీని సంప్రదించ వలసిందిగా కోరారు.

ఏషియన్ పెయింట్స్ సేవలు బేష్

ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్

విశాలాంధ్ర-అచ్యుతాపురం: గ్రామాల అభివృద్ధికి ఏషియన్ పెయింట్స్ చేస్తున్న సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలో మడు తూరు, దోసూరు గ్రామాలలో ఏషియన్ పెయింట్స్ సహకారంతో అంబుజా ఫౌండేషన్ పర్యవేక్షణలో నీటీ వనరుల పునరుద్ధరణ పథకంలో భాగంగా (ప్రాజెక్ట్ 11.43 లక్షలు) చెరువు పనులను ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రాజాన రమేష్ కుమార్, ఏసియన్ పెయింట్స్ ప్లాంట్ హెడ్ మౌనిక చటర్జీ, సీనియర్ మేనేజర్ (హెచ్ ఆర్) రూపేష్ కుమార్, హెచ్ఆర్ శ్రీజిత్, సీనియర్ ఎగ్జిక్యూటివ్ (హెచ్ ఆర్) ఉదయ్ భాస్కర్, అంబుజ ఫౌండేషన్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ మహేంద్ర వాద్వానీ, ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ కె అనిల్ కుమార్, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు .

భూలోకమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట లో విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల...

విశాలాంధ్ర-బుచ్చయ్యపేట: మండలంలోని గంటి కొర్లం గ్రామంలో భూలోక అమ్మవారి ఆలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం వేద పండితుల మంత్రోచ్ఛారణ మధ్య అత్యంత వైభవంగా జరిగింది ఈ కార్యక్రమానికి విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారా యణ ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మ వారిని దర్శించుకున్నారు చుట్టుపక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి పూజా కార్యక్రమాలలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

పెట్రోల్ బంక్ లలో అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన

విశాలాంధ్ర-సబ్బవరం: మండంలోని అగ్ని మాపక వారోత్సవాలలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక పెట్రోల్ బంకులలో అగ్ని ప్రమాదాల నివారణపై తీసుకోవలసిన జాగ్రత్తలపై బంక్ లలో పనిచేస్తున్న సిబ్బందికి వాహన చోధకులకు అవగాహన కల్పించినట్లు స్థానిక అగ్నిమాపక అధికారి జి.వి. సత్యరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెట్రోల్ బంకులలో అగ్ని ప్రమాదాల సంభవిస్తే తీసుకోవలసిన జాగ్రత్తలు, చర్యలపై బంక్ సిబ్బందికి, వాహన చాతకులకు అవగాహన కల్పించడం ఎంతైనా అవసరమని అన్నారు.అలాగే సిబ్బందికి అగ్ని ప్రమాదాల నివారణ పై ఫైర్ అండ్ సేఫ్టీ సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో పలువురు అగ్నిమాపక సిబ్బంది, వాహన చోధకులు, పెట్రోల్ బంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

కట్టుబట్టలతో అగ్ని ప్రమాద బాధితులు

విశాలాంధ్ర-చోడవరం: మండలం లోని లక్ష్మీపురం గ్రామనికి చెందిన కమ్మల ఇంటిలో 'టీ కొట్టు' పెట్టుకుని నివసించే గొబ్బా రాజేశ్వరి, గోవిందమ్మల పూరిల్లు ఓ అగ్ని ప్రమాదంలో కాలిపోగా, బాధితులు కట్టుబట్టలు తో సహాయం కోసం ఎదురు చూస్తున్నారు. అగ్నిప్రమాదంలో పూరింట్లో ఉన్న వస్తువులు, బట్టలు సహా కాలిపోయాయని చెబు తున్నారు. టీ కొట్టు తో జీవనం సాగించే నిరుపేద మహిళలు దాతలు, ప్రభుత్వ సహాయం కోసం ఆర్తి గా చూస్తున్నారు. ఉదార వంతులు ఆదుకోవలసిందిగా కోరుతున్నారు.

టిడిపి సభ్యత్వం కార్డులు పంపిణీ

విశాలాంధ్ర -కశింకోట: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కార్యకర్తల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన టిడిపి సభ్యత్వం కార్డులు పంపిణీ వారి ఆదేశానుసారం అనకాపల్లి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ సత్యనారాయణ సూచనలతో యూనిట్ ఇన్చార్జ్, జిల్లా టిడిపి మైనార్టీ సెల్ అధ్యక్షులు శుక్రవారం బయ్యవరం గ్రామంలో పార్టీ సభ్యత కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాబర్ మాట్లాడుతూ సభ్యత్వం ఉన్నవారు ప్రమాదవశాత్తు చనిపోతే ఐదు లక్షలు వరకు ప్రమాద భీమా ఇవ్వబడునన్నారు. అంగవైకల్యం జరిగినచో 2,50,000 ఇవ్వడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ ఇంచార్జ్ సిహెచ్ ప్రసాద్, మండల మహిళా అధ్యక్షురాలు సీరం వెంకటలక్ష్మి, గుమ్మాల మాణిక్యం, చోడే సూర్య అప్పారావు ,బరుకు గంగరాజు, ఎస్ గోవిందా, కెల్లంపల్లి శ్రీనివాస్, వార్డ్ మెంబర్ గొల్లవిల్లి భవాని ,పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి రూ.15 లక్షలు చెక్కు అందజేత



విశాలాంధ్ర-కోటవురట్ల: కైలాసపట్నం బాణసంచా పేలుడు ఘటనలో తీవ్రంగా గాయపడి కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ మృతి చెందిన జల్లూరు నాగరాజు కుటుంబానికి 15 లక్షల నష్టపరిహారపు చెక్క ను అధికారులు నాయకులు అందజేశారు. శుక్రవారం తహసీల్దార్ తిరుమలబాబు, జిల్లా తెదేపా ప్రధాన కార్యదర్శి లాలం కాశినాయుడు, మండల తెదేపా అధ్యక్షులు జానకి శ్రీనివా సరావు, మృతుడు నాగరాజు స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. నాగరాజు చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. కుటుంబానికి 25 కేజీల బియ్యం 15 లక్షల రూపాయలు చెక్కును మృతుడు భార్య అప్పలనర్సకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు పివి సూర్యారావు, కసిరెడ్డి యేసు, గంట్యాడ లావరాజు, కాకర కుమార్, జనసేన మండల అధ్యక్షులు సింగంపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

యలమంచిలిలో భక్తి శ్రద్ధలతో గుడ్ ఫ్రైడే

విశాలాంధ్ర-యలమంచిలి : పట్నంలోని ఆంధ్రా సెంటినరీ బాప్టిస్ట్ ఆలయంలో శుక్రవారం గుడ్ ఫ్రైడే పురస్కరించుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. క్రీస్తును శిలువ వేసిన రోజును జ్ఞప్తికి తెచ్చుకొని ఆయన మరణించే ముందు సిలువపై మాటాడిన ఏడు మాటలను ఏడుగురు వక్తలు వచ్చిన విశ్వాసులకు వివరించారు. సంఘ కాపరి అగస్టిన్ రాజు విశ్వాసులకు గుడ్ ఫ్రైడే వర్తమానని అందించారు. సంఘ పాలక వర్గ సభ్యులు మోసెస్, ఆనంద్, రమణ, శామ్యూల్, కరుణవేణి, శ్యామల తదితరులు విశ్వాసులు పాల్గొన్నారు.